పరివాహక ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఇటీవల కాలంలో గోదావరిలో స్నానానికి దిగి పలువురు యువకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్న సంఘటనలు చోటు చేసుకున్నాయి. కె.గంగవరం మండలం కూళ్ళ గ్రామంలో గ్రామ సర్పంచ్ చిల్లే నాగేశ్వరరావు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. గోదావరీ నది ఒడ్డున ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా గోదావరి నదిలోనికి స్నానాలు, ఈత నిమిత్తం దిగరాదని హెచ్చరిస్తూ ఫ్లెక్సీ సర్పంచ్ నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గోదావరి పరివాహక ప్రాంతమైన కూళ్ల సుందరపల్లి, కోటిపల్లి, మసకపల్లి, చేరిలంక, బ్రహ్మపురి, పిల్లంక, యానాం వంటి ప్రాంతాల్లో గోదావరిలో స్నానం కోసం, ఈతకు దిగిన యువకులు పలువురు ప్రాణాలు పోగొట్టుకుంటున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా ఫ్లెక్సీలను కూళ్ల గోదావరి వెంబడి ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీలతో పలువురు అప్రమత్తంగా ఉంటారని ఆయన వ్యాఖ్యానించారు.

సిఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

సిఎం చంద్రబాబు ఈ నెల 31న ముమ్మిడివరం, కాట్రేనికోన మండలాలలో పర్యటించనున్నారు. సిఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి అధికార లతో సమావేశం నిర్వ హించి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పా ట్లపై విధులు బాధ్యతలను కేటాయించారు. ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో ఉపాధి హామీ వేతన కూలీలకు సంబం ధించిన సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ఇతివృత్తంగా కార్యక్రమం ఉం టుందని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో పింఛన్ల పంపిణీ, ప్రజా వేదిక వద్ద పి4 బంగారు కుటుంబాల ను మార్గ దర్శకులకు దత్తత నిచ్చే కార్యక్రమం, గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా చెరువు పూడిక తీత పనులను పరిశీలిస్తారన్నారు. తదు పరి ప్రజా వేదిక ప్రసంగ కార్యక్రమం, చివరిగా పార్టీ ప్రతినిధుల తో సమావేశాలు ఉంటా యన్నారు. విధులు నిర్వర్తించే అధికారులకు లొకేషన్ మ్యాప్ లను షేర్ చేయడం జరుగు తుందని ముఖ్యమంత్రి పర్యటన ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగే అవకా శం ఉంద ని తెలిపారు. డిఆర్‌డిఎ పీడీ, ప్రజా వేదిక వద్ద క్రౌడ్ మేనేజ్మెంట్, డిఎల్‌డిఒ చెయ్యేరు గ్రామం లో బంగారు కుటుంబాలకు ఆర్థిక స్థితు మంతులైన మార్గదర్శకు లను ఎంపిక చేసి దత్తతను తీసుకునేం దుకు వివరా లను సిఎం అధికారులకు అందించ డంతో పాటుగా ఇరు వర్గాల వారు ప్రజా వేదిక వద్దకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ కొరకు బాధ్యతలను అధికారులకు అప్పగిం చారు. ప్రజా వేదిక వద్ద పిజిఆర్‌ఎస్ వేదిక డిఎల్‌డిఒ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా అంబులెన్సు లతో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులు ఆదేశిం చారు. హెలిప్యాడ్ వద్ద రామచంద్రపురం ఆర్‌డిఒ ఇన్‌ఛార్జిగా ఉంటారని తెలిపారు. బారికేడింగు ఆర్అండ్‌బి అప్రోచ్ రోడ్లు నేల చదు ను ఏర్పాట్లు పంచాయ తీరాజ్ ఇంజినీరింగ్ విభాగం, బయో టాయిలెట్లు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి పారిశుధ్య ఏర్పాట్లు మూడు చోట్ల చేపట్టాలన్నారు. నిరంతరాయంగా మూడు చోట్ల విద్యుత్ సరఫరా చేయాలని అదేవిధంగా ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ట్రాన్స్‌కో అధికారులు ఆదేశించారు. ఆర్‌డిఒ అమలాపురం ఎడిషనల్ ఎస్‌పి, కాన్వాయ్ ఏర్పాట్లు పర్యవేక్షించా లన్నారు. డిఐపిఆర్‌ఒ ఎలక్ట్రా నిక్, ప్రింట్ మీడియా సౌకర్యార్థం బస్సు సౌకర్యం రవాణా శాఖ అధికారుల సమన్వయంతో కల్పించాల న్నా రు. జిల్లా రెవెన్యూ అధి కారి విధులు కేటాయించిన ఉద్యోగులకు, పాత్రికే యులకు పర్యటన పాసులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారులు తాగునీటి ఏర్పాట్లు పర్యవేక్షిం చాలన్నారు. అగ్నిమాపక విపత్తుల స్పందన సిబ్బంది అగ్ని మాపక వాహనా లను ఏర్పాటు చేయాలన్నారు. సిపిఒ ముఖ్య అతిథుల కు ప్రసంగ సందేశం ప్రతు లను రూపకల్పన చేయా లన్నారు. జిల్లా సహకార అధికారి లైజన్ అధికారిగా వ్యవహరించాలని సూచించారు. జెసి టి.నిషాంతి మాట్లాడుతూ ఈనెల 29న జిల్లా వ్యాప్తంగా 5 వేల మంది రైతులతో వివిధ మండల కేంద్రాలలో సుమారు 200 మంది రైతులతో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు రైతులతో సామూహిక యోగా కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా ఎస్‌పి బి.కృష్ణారావు మాట్లాడుతూ సిఎం పర్యటన ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధి కారుల సమన్వయం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ రాజకుమారి, అధి కారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

సియం సభాస్థలిని పరిశీలించిన ఎంఎల్ఎ

కాట్రేనికోన: ఈనెల 31వ తేదీన సిఎం ముమ్మిడివరం రానున్న నేపథ్యంలో చెయ్యేరు గున్నేపల్లి గ్రామంలో హెలిప్యాడ్‌ను, చెయ్యేరు గ్రామంలో సభాస్థలిని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అమలాపురం ఆర్.డి.ఒ ఇతర అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి చంద్రబాబు పేదరిక నిర్మూలన కోసం బంగారు కుటుంబం, పి4 పథకం. చెయ్యేరు గ్రామంలో ప్రారంభించ ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట అమలాపురం రెవెన్యూ డివిజన్ అధికారి మాధవి, రెవెన్యూ ,పోలీస్ అధికారులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్, నాయకులు నాగు, నరసింహారావు, రాజేష్ తదితరులు ఉన్నారు.

గల్లంతైన మృతదేహాలు లభ్యం

ప్రజాశక్తి - పి.గన్నవరం

నాగులంక శివారు రావిలంకలో మంగళవారం గోదావరిలో స్నాన మాచరిస్తూ గల్లంతయిన ముగ్గురు బాలు మృతదేహాలు బుధవారం లభ్యమయ్యాయి. పోస్టుమార్టం పూర్తయిన వెంటనే మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ తదితరులు బాలుర మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వం తరపున వచ్చే అన్ని రకాల సహాయాలు అందించేందుకు కృషి చేస్తానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. గోదావరి తీరం వద్ద ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణ భద్రతా చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఎంఎల్ఎ కోరారు.

మృతదేహాల వద్ద నివాళులర్పిస్తున్న పి.గన్నవరం ఎంఎల్ఎ సత్యనారాయణ

ఫస్ట్ సెమిస్టర్‌లో మోడరన్ డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలు బుధవారం ప్రకటించారు. ఈ ఫలితాల్లో రామచంద్రపురం పట్టణం లోని మోడరన్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించి మరోసారి ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లయన్ జివి.రావు, ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాల్లో తమ బిఎస్‌సి, బికామ్ విద్యార్థులు అత్యధికమంది 8.5 నుంచి 9.5 మధ్యలో గ్రేడ్ పాయింట్స్ సాధించడం పట్ల వారిని అభినందించారు. ప్రతి సెమిస్టర్ లో క్రమం తప్పకుండా తమ కాలేజీ విద్యార్థులు యూనివర్సిటీ టాపర్స్‌గా నిలుస్తున్నట్లు గుర్తు చేశారు. ఫలితాల సాధనకు మెరుగైన అకాడమిక్ ప్లానింగ్‌తో బోధన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్లను ప్రోత్సహిస్తున్నామన్నారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ విద్యార్థులు చురుగ్గా పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను మోడరన్ అధినేత జివి.రావు, ప్రిన్సిపల్ పి. వెంకటేశ్వర్లు, డిగ్రీ అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, డిగ్రీ సిబ్బంది అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో లయన్ జివి.రావు

రహదారి నియమాలు పాటించాలి

ప్రజాశక్తి - అమలాపురం

రహదారి భద్రత దృష్ట్యా నిబంధనలు కఠినంగా పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ హెచ్చరించారు . బుధవారం స్థానిక కలెక్ట రేట్ నందుకలెక్టర్ అధ్యక్షతన రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదా రుల భద్రతే ప్రజాజీవితాలకు రక్షణగా నిలుస్తుందన్నారు .రోడ్డు భద్రతా నిబంధనలు మరింత కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘనలు మూలంగా అధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రా ణాలు కోల్పోవడం బాధా కరమన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో సీట్ బెల్ట్ ధరించే లా చూడాలని అధికారు లను ఆదేశించారు. జొన్నాడ - రావులపాలెం తదితర పెద్ద వంతెనల మీద సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, 216 జాతీయ రహదారి వెంబడి ఉన్న పెట్రోల్ బంకుల వద్ద ప్రవేశ బయటకు వెళ్లే మార్గాల వద్ద ప్రమాదాల నివా రణకు చర్యలు చేప ట్టాలన్నారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న 16 బ్లాక్ స్పాట్లను గుర్తించి సదుపాయాలను మెరుగుపరచడం, రోడ్డు భద్ర తా చర్యలను సమన్వయం చేయడం. రవాణా, పోలీసు వైద్యశాఖ అధికారులు సమన్వయంతో ప్రమా దాలు నివారణకు పకడ్బందీగా చర్యలను చేపట్టాలన్నారు .గత సమావేశపు మినిట్స్ పైన, తీసుకున్న చర్య లను గత నెలలో సంభవించిన ప్రమాదాల డేటాపై విశ్లేషించి సమీక్షించారు. ప్రమాదాలు జరిగినప్పుడు వాహన లోపాలా, రోడ్డు నిర్మాణ లోపమా మానవ తప్పి దాల వంటి అంశాలను విశ్లేషించాల న్నారు. తదనుగుణంగా నివారణ చర్యలను సమన్వయం తో సమిష్టిగా బలోపేతం చేయాల న్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌పి బి.కృష్ణారావు, డిఆర్ఒ రాజకుమారి, జాతీయ రహదారులు విభాగం పథక సంచాలకులు సురేంద్ర, ఎఇ శ్రీనివాస్, ఆర్అండ్‌బి ఎస్ఇ బి.రాము, ఆర్‌డిఒ డి.శ్రీనివాసరావు, జిల్లాస్థా అధికా రులు తదితరులు పాల్గొ న్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

భీమనపల్లి పంచాయతీ పరిధిలో ఉపాధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.562 మంది ఉపాధి కూలీలు పంట కాలువలు పంట బోదెలు మురుగు కాలువల పూడికతీత వంటి పనులు చేస్తున్నారు. బుధవారం కూలీలు చేస్తున్న ఉపాధి పనులను సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ పరిశీలించి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మస్తర్లను తనిఖీ చేసిన సర్పంచ్ రాజ్ కుమార్ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ అయితాబత్తుల శ్రీనివాసరావుకు పలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ కె.బాలరాజు ఉన్నారు.

కళాజాత ద్వారా అవగాహన కల్పిస్తున్న బృందం

హెచ్ఐవి నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - రావులపాలెం

హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ రావులపాలెం మండలం వెదిరేశ్వరంలో బుధవారం కళాజాత బృందం ప్రదర్శించిన వీధి నాటకం అందరినీ ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థలు సంయుక్తంగా గ్రామ గ్రామాన చేస్తున్న అవగాహన ప్రదర్శనల్లో భాగంగా కళాజాత బృందంతో స్థానిక జడ్‌పి పాఠశాల వద్ద ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కళాజాత ద్వారా ఎయిడ్స్, క్షయ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎక్కువ ప్రజలు ఉన్న ప్రదేశాల్లో, మార్కెట్ ఏరియాల్లో, రద్దీ ఉన్న ప్రదేశాల్లో, ఎయిడ్స్ వ్యాధి ప్రభావితం ఉన్న గ్రామాల్లో ఈ వీధి నాటకం ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్‌పై పూర్తి అవగాహన కల్పించే విధంగా వీధి నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టిబి అధికారి డాక్టర్ భరతలక్ష్మి తెలిపారు. జూన్ 30 వరకు ఈ వీధి నాటక ప్రదర్శనలు జిల్లా వ్యాప్తంగా జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నందిబాబు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం రామచంద్రపురం ఐసిటిసి కౌన్సిలర్ జి.గీతాంజలి, ఎన్ఆర్ఇ జిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ సిఎం నందమూరి తారక రామారావు(ఎన్‌టిఆర్) జయంతిని బుధవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి శ్రేణులు, అభిమానులు నివాళులు అర్పించారు.

అమలాపురం: తెలుగు జాతికి దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఎన్‌టిఆర్ అని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరే ట్ నందు ఎన్‌టిఆర్ 102వ జయంతిని అధికారకంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు ఎఒ కాశీ విశ్వేశ్వరరావు, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, వివిధ పాఠశాలలు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. **పి.గన్నవరం:** మాజీ సిఎం ఎన్‌టిఆర్ జయంతిని పి.గన్నవరంలో ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, శ్రీనివాస్ , కూటమి శ్రేణులు ఎన్‌టిఆర్ చిత్ర పటం వద్ద పుష్పగుచ్ఛాలు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** అంబాజీపేట, పుల్లేటికుర్రు, కె. పెదపూడి మండల ఆయా గ్రామాలలో ఎన్‌టిఆర్ జయంతిని మండల టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆఫీసు సిబ్బంది ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పుల్లేటికుర్రు గ్రామశాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ జల్లి బాలరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు గోడా సత్యనారాయణ తదితరులు ఎన్‌టిఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య పేదలకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కె.పెదపూడి గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, మండల కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆలమూరు:** స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఆయన జయంతి నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వంటిపల్లి పాపారావు, ఈదల నల్ల బాబు, రామానుజునుల శేషగిరిరావు, కడియాల శ్రీను, సాలి సత్యనారాయణ, చీపురుపల్లి గణేష్, బైరిశెట్టి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులుఅర్పించారు. మాజీ సిఎం ఎన్‌టిఆర్ కు భారతరత్న అవార్డు ప్రకటించాలని , మాజీ ఎఎంసి ఛైర్మన్ గరికపాటి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, వైట్ల గజలక్ష్మి, వంజరపు రాజేశ్వరి, సరళ, కవల నానాజీ, మేడిశెట్టి సూర్యనారాయణ, దాసు,కొసన శ్రీనివాస్, పంపన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రామచంద్రపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్‌టిఆర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమము నందు డిప్యూటీ ఎంపిడిఒ ఎన్. సెలట్ రాజు, ఎఒ ఎ.చాగంటి సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** ఎన్ టి ఆర్ జయంతిని టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గొల్లవిల్లి సెంటర్లోగల ఎన్‌టిఆర్ విగ్రహానికి మాజీ ఎంపీ బుచ్చి మహేశ్వరరావు, మాజీ జెడ్‌పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ,మాజీ ఎఎంసి ఛైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణ మూర్తి తదితరులు, ఉప్పలగుప్తం బాలయోగి పార్కులో గల ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమాలలో వానపల్లిపాలెం సర్పంచ్ నల్లా బాపండి, పండు వెంకటేశ్వరరావు, అడబాల సత్యనారాయణ, నల్లా సత్యనారాయణ, మల్లాడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** ఎన్‌టిఆర్ జయంతి కొత్తపేట లో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి మాజీ ఎంఎల్ఎ ఐఎస్ రాజు, సర్పంచ్ బూసి జయలక్ష్మీ భాస్కరరావు, ఉప సర్పంచ్ విళ్ళ మారుతి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, జిల్లా టిడిపి కార్యదర్శి యల్ల మిల్లి జగన్మోహన్రావు, కొత్తపేట టిడిపి అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ తదితరులుపూలమాలలు వేసి నివాళులర్పించారు. **ముమ్మిడివరం**: నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలోను, పార్టీ కార్యాలయంలోజరిగిన ఎన్‌టిఆర్ జయంతి కార్యక్రమంలో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దొమ్మేటి రమణ కుమార్,తాడి నరసింహ రావు, ములపర్తి బాలకృష్ణ, గొల్లపల్లి గోపి,నడింపల్లి శ్రీనురాజు, జనిపల్లి సత్యనారాయణ, బిర శివ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ జయంతి కార్యక్రమంలో ముమ్మిడివరం ఎంఎల్ఎ సుబ్బరాజు

రామచంద్రపురం టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ జయంతి

ఆలమూరు బస్టాండ్ వద్ద ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నాయకుల నివాళి

ఉప్పలగుప్తంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కొత్తపేటలో ఎన్‌టిఆర్ జయంతిలో పాల్గొన్న నాయకులు

కార్టూ'నిజం'



నీరుగారుతున్న ఉపాధి హామీ చట్టం

ప్రజాశక్తి - అమలాపురంరూరల్

ఉపాది హామీ చట్టం నీరుగారుస్తూ కూలీలకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.శివ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాదిహామి వేతనాలు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరు వారాలుగా ఉపాధి కూలీలు పనులు చేస్తున్నా ఒక్కరోజు వేతనం కూడా ప్రభుత్వం చెల్లించలేదని దీంతో ఉపాధి కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఉపాధి బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి పర్యటనలో భాగంగా బుధవారం అమలాపురం మండలం వన్నెచింతలపూడి గ్రామంలో ఉపాధి పర్యటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కోపం వచ్చి నప్పుడల్లా ఉపాధి చట్టాన్ని ఎత్తి వేస్తామని అంటున్నాడని, గ్రామాల్లో ఉన్న పెత్తందారులు కూడా అదేమాట అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితిలో ఈ చట్టం రద్దు అవ్వకుండా పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ పథకాన్ని కాపాడు కుంటేనే కార్మికులకు ఎంతో కొంత మేలు జరుగుతుందని తెలిపారు. ఉపాధి కార్మికులకు పనిదినాలు 200రోజులు పెంచాలని, కూలి రేట్లు రూ.600 పెంచాలని, ఫే స్లిప్ గతంలో ఇచ్చే విధానంగా ఇప్పుడు కూడ ఇవ్వాలని, కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఇన్సూరెన్స్ రూ.5లక్షల ఇన్యూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికిట్లు టెంట్లు గునపం పారా లాంటి పని ముట్లు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ఎన్నికలు ముందు ఇచ్చిన ప్రకారం కూలీలు అందరికీ ఆరునెలల పాటు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్లుకిరువైపులా చెరువుగట్లపై ఉన్న కొబ్బరి చెట్లును పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక నాయకులు జి.దైవవాణి, పి.అలేఖ్య, పచ్చమాల కప, కుంచే దేవి, మాదే పావని, సఖిలే శాంతి,సఖిలే బేబీకుమారి తదితరులు పాల్గొన్నారు.

వన్నెచింతలపూడి లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బాధితకుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ప్రభుత్వ విప్, శాసన సభ్యుడు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మండలంలోని కమిని పంచాయతీ సలాది వారి పాలెం గోదావరిలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తూ గల్లంతైన మృతి చెందిన ఎనిమిది మందిలో ఏడుగురి మృతహాలు లభ్యం కాగా, బుధవారం కాకినాడ కు చెందిన సబ్బతి క్రాంతి మృత దేహం ఆచూకీ లభించింది. బాలుడి మృత దేహాన్ని చూసి ఎంఎల్ఎ సుబ్బరాజు చలించిపోయారు. తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ యువకులు సరదాగా స్నానం కోసం దిగి మృత్యువాత పడటం ఆ కుటుంబాలకి తీరని వేదనను మిగిల్చిందని, తాను మహానాడులో ఉండటంతో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లానని తక్షణమే జిల్లా కలెక్టర్, ఎస్‌పిలతో మాట్లాడి సహాయక చర్యలను వేగవంతం చేశానని తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. గల్లంతైన వారి కోసం వేగంగా స్పందించి 40 గంటలు పాటు శ్రమించి మృతదేహలు వెలికితీసి,వెంట వెంటనే పోస్టుమార్టంకు తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించడంలో పోలీసులు, రెవెన్యూ, ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది మంచి సేవలు అందించారని పేర్కొన్నారు. గతంలో సలాదివారి పాలెం గ్రామంలో పడవబోల్తా ఘటనలో పలువురు మృతి చెందారని, మళ్ళీ అటువంటివి చోటు చేసుకోకూడదనే లంక గ్రామాల ప్రజలు రాకపోకలకు వంతెన నిర్మాణం చేయడం జరిగిందని, అయినా మరలా ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడం భాదాకరమన్నారు.ఆయన వెంట నాయకులతో పాటు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను ఎంఎల్ ఎ పరామర్శ

ఐ.పోలవరం : జి.మూలపొలం గ్రామ పంచాయితీ యర్రగురువు గ్రామాలో ఇటీవల కమిని లంక గోదావరి నదిలో మృతి చెందిన కుటుంబాన్ని బుధవారం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకోవడం జరుగుతుందన్నారు.ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లానని, జిల్లా కలెక్టర్, ఎస్‌పిలతో మాట్లాడానని తెలిపారు. ఆయన వెంట రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, కె.రాజేష్, సాగి వాసురాజు, కాగిత బాలయోగి, లంకలపల్లి మునిరాజు, సంగాని వీరబాబు, గంగుల శేషారావు , టి.గౌరీశంకర్ ఉన్నారు.

బాలికలకు అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

అంతర్జాతీయ రుతుక్రమం దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలో గల 18 గ్రామాల్లో వైద్యసిబ్బంది క్షేత్రస్థాయిలో బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 నుంచి 14 ఏళ్ల బాలికలు రుతుక్రమంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇవి 14 ఏళ్ల నుంచి ప్రారంభమై 49 ఏళ్ల వరకు వచ్చి ఆగి పోతాయని చెప్పారు. ఈ సమయంలో మహిళలకు శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుందని చెప్పారు. రుతుక్రమం సమయంలో పరిశుభ్రత పాటిస్తూ, అవగాహన కలిగి ఉండాలని వైద్య సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఎంఎల్హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బెల్టుషాపులపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని రంపయర్రంపాలెంలోని బెల్టుషాపులపై పోలీసులు దాడి చేశారని ఎస్ఐ వివిఎన్‌వి.పవన్‌కుమార్ తెలిపారు. బెల్టు షాప్ నిర్వహిస్తున్న కాకర్ల వంశీకృష్ణను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అతని నుంచి 12 కింగ్ ఫిషర్ బీర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. ఎక్కడైనా నాటు సారా, మద్యం అక్రమ అమ్మకాలు, జూదాలు నిర్వహిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. సమాచాంర ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

'పంపా'లో బాలుడు మృతి

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం పంపానదిలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు ఒక బాలుడు మృతి చెందినట్లు అన్నవరం పోలీసులు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ప్రకారం..కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామం చెందిన వాసంశెట్టి వెంకటరమణ తన కుటుంబ సభ్యులతో సత్యదేవుని దర్శనం కోసం ఆటోలో అన్నవరం వచ్చాడు. పంపా నదిలో స్నానం ఆచరించి కొండపై వెళ్దామని పంపానదిలో స్నానం చేస్తుండగా వారిలో ముగ్గురు యువకులు మునిగిపోయారు. వారిలో ఇద్దరిని రక్షించగా, మరోక బాలుడు చరణ్ తేజ(16) గల్లంతయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు స్థానికంగా ఉండే గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటన ప్రాంతానికి కొద్ది దూరంలో చరణ్‌తేజ మృతదేహం లభించింది. సంఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు ఆ బాలుడి మృతదేహాన్ని ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గంజాయి కేసులో ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి - రావులపాలెం

మండల పరిధి ఊబలంక గ్రామ శివారు ఏటిగట్టు వద్ద బుధవారం ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి అర కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు రావులపాలెం టౌన్ సిఐ ఎం.శేఖర్ బాబు తెలిపారు. ఏటిగట్టు పక్కన రావి చెట్టు వద్ద ఊబలంకకు చెందిన సత్తి భాస్కర వీర రెడ్డి, పెసంగి సింహాద్రి, రావులపాలెంకు చెందిన సిరిగినీడి పవన్, సత్తి వీర సత్యా సాగర్ రెడ్డి, మల్లిడి కిరణ్ రెడ్డి, ఆత్రేయపురం మండలం మెర్లపాలెం శివారు వాసంశెట్టి వారి పాలెంకు చెందిన వాసంశెట్టి చంద్రమౌళి, ర్యాలికి చెందిన మామిడిపల్లి నాగరాజులు అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో పోలీసులు వారిని విచారించారు. వారి వద్ద తాగడానికి, అమ్మడానికి సిద్ధంగా ఉంచిన రూ.5 వేల విలువైన 500 గ్రాముల గంజాయి గుర్తించి తహశీల్దార్ బియం ముక్తేశ్వరావు, ఆర్ఐ సూర్యాకాంతం ఆధ్వర్యంలో వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని సిఐ తెలిపారు.

రఘునాథపురంలో చోరీ

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలో రఘునాథపురానికి చెందిన బల్లి వెంకటేశులు ఇంట్లో దొంగలు ప్రవేశించి బంగారు, వెండి వస్తువులు దొంగిలించారు. వెంకటేశులు కుటుంబం ఈ నెల 25న తిరుపతి వెళ్లారు. ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని పక్కింటి వారు సమాచారం ఇవ్వడంతో బుధవారం హుటాహుటిన వచ్చారు. ఇంటిని పరిశీలించగా బీరువాలో ఉన్న 64 గ్రాముల బంగారం, 850 గ్రాముల వెండి వస్తువులు చోరీకి గురైనట్టు గుర్తించారు. వీటి విలువ రూ.1.77 లక్షలు ఉంటుందన్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ నాగార్జున తెలిపారు.

చోరీ కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-కడియం

ఒంటరిగా నివసిస్తున్న మహిళపై పట్టపగలు దాడి చేసి చోరీకి పాల్పడ్డ ముగ్గురు వ్యక్తులను కడియం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కడియం మండలం వేమగిరి దేవి జనార్ధన్ నగర్‌లో దుళ్ల అనంతలక్ష్మి ఒంటరిగా నివాసం ఉంటుంది. ఈ నెల 26న ముగ్గురు వ్యక్తులు ఆమె ఇంటికొచ్చి దాడి చేసి నగదు, వెండి, బంగారం వస్తువులు దోచుకుపోయారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ ధనలక్ష్మి ప్రసన్న, ఎస్ఐ దుర్గాప్రసాద్ నిందితులను కడియం రైల్వే స్టేషన్ సమీపంలో పట్టుకున్నారు. చోరీ చేసిన వస్తువులు, నగదును రికవరీ చేశారు. న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని సౌత్ జోన్ డిఎస్‌పి అభినందించారు.

లారీ ఢీకొనడంతో నాలుగు పశువులు మృత్యువాత

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు శివారు మీనానగరంలో మంగళవారం రాత్రి లారీ ఢీకొనడంతో నాలుగు పశువులు మృత్యువాత పడ్డాయి. టిప్పర్ లారీ వేగంగా వచ్చి ఢీకొనడంతో రెండు గేదెలు, ఒక దూడ, ఒక దున్నపోతు మృత్యువాత పడ్డాయన్నారు. గేదెల యజమాని కలేరియా మంగారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు.

లెదర్ ఫుట్ వేర్ తయారీపై శిక్షణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో షెడ్యూల్డు కులాల్లో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో లీడ్ క్యాప్, సీడాప్ ద్వారా లెదర్ ఫుట్ వేర్ తయారీ కోర్సులో 60 రోజుల పాటు శిక్షణకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కార్యనిర్వాహక సంచాలకులు జె.సత్యవతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లెదర్ స్టిచ్చింగ్ ఆపరేటర్ లెదర్ ఫుట్ వేర్ లెదర్ కట్టర్ ఫుట్ వేర్ నిమిత్తం 45 నుంచి 60 రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. పదోతరగతి పాసై, 18 నుంచి 35 ఏళ్లలోపువారు అర్హులన్నారు. గుంటూరు జిల్లా నల్లపాడులో శ్రీకృష్ణసాయి ఎడ్యుకేషన్ సొసైటీలో శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతితో కూడిన సదుపాయం కల్పిస్తామన్నారు. ఆసక్తి కలిగిన ఎస్‌సి అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కులధ్రువీకరణ పత్రం, పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం నిమిత్తం 9030924569, 7981349691 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలి

సమావేశంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థను అమలు పరచాలని ఆయన అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు మాదక ద్రవ్యాలు గంజాయి వాడకం నిరోధంపై జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంకలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడిపి, వారిలో వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపర్చి, ఉన్నత లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రోత్స హించాలన్నారు. నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్యల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడమన్నది ప్రధాన సమస్యగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత ఏవిధంగా చెడిపోతున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందుకు జిల్లా పోలీసు శాఖ సమగ్రమైన చర్యలు చేపట్టిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం యువత పై ఏవిధంగా చెడు ప్రభా వాన్ని చూపి వారి జీవితా లను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నదన్న విషయాలు సులువుగా అర్థమయ్యే విధంగా పోస్టర్లు, పాంప్లెట్లు, బ్యానర్లు సంబంధిత స్కూల్, కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేయాలన్నారు. విద్యా వ్యవస్థలలో ఎన్సిసి విద్యార్థులు టీచర్లతో క్లబ్బులు ద్వారా సమాచారాన్ని సేకరిస్తూ మాదక ద్రవ్యాలు నిరోధక కమిటీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే సంబంధిత స్టేషన్ హౌస్ అధికారి కమిటీకి నివేదించి నివారణ చర్యలను బలోపేతం చేయాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం సమాజం నిర్వీర్యమే కాకుం డా కుటుంబాలను, కూడా నిర్వీర్యం చేస్తుందన్నారు మత్తు పదార్థాలు సరఫరాదా రుల ఆటకట్టించేందుకు సిద్ధం కావాలని అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం దుష్ఫలితాలపై అధికారులతో నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియో గాన్ని అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్, ఈగల్ టీం, నార్కోటిక్ సెల్ పనిచేస్తున్నాయని తెలిపారు కొందరు సిగరెట్, మద్యంతో ప్రారం భించి మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని వాటికి బానిసలవుతున్నారని తెలిపారు. అదే విధంగా మత్తు పదార్థాలు వలన యువత శరీరం, నాడీ వ్యవస్థపై దుష్ప్రభావాన్ని ఏవిధంగా చేస్తుందో పవర్ పాయింట్ ప్రజెంటేషనుతో వివరించి, యువతలో చైతన్యం తీసుకొని వ చ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌పి బి.కష్ణారావు మాట్లాడుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆపరేషన్స్ బలోపేతం చేశామని గంజాయి అమ్మే వాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టామని, దేశభ విష్యత్తును కుంగదీసే మాదకద్ర వ్యాలను పకడ్బందీగా అరికట్టాలన్నారు. ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే ఆ సమాజం తిరోగమనంలో పయని స్తోందన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందనీ మాదకద్రవ్యాల వినియోగం నానాటికీ అధికమవుతున్నట్లు పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయనీ ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమి తమైన మత్తుపదార్థాల జాడ్యం గ్రామీణ ప్రాంతాలకూ పాకిందనీ మత్తు పదార్థాలు రకరకాల రూపంలో కళాశా లలు, పాఠశాలల విద్యార్థు లకు చేరుతున్నాయనీ ధూమపానం, మద్యపానంతో సరదాగా మొదలయ్యే అలవాటు క్రమంగా మాదకద్రవ్యాల దాకా విస్తరిస్తోందన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టంపై ప్రజల్లో పెరగాలని, నేరాలకు ఆజ్యం మాదక ద్రవ్యాలని ఆయన స్పష్టం చేశారు. మద్యానికి బానిసలై ఎంతోమంది తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. మద్యం, డ్రగ్స్ మత్తులో తీవ్రమైన నేరాలకు పాల్పడుతు న్నారన్నారు. ధూమపానం, మద్య పానం, మాదకద్రవ్యాల వల్ల తలెత్తే నష్టాలపై సామా జిక, ప్రసార మాధ్యమాలు, పత్రికల్లో విస్తతంగా అవ గాహన కల్పించాల్సిన అవసరం ఉందనీ మత్తు పదార్థాలకు బానిసలైన వారిని మానసిక వైద్యులు, డి ఎడిషన్ కేంద్రాలకు తరలించి పరివర్తన తీసుకురావా లన్నారు. యువత మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దలు పిల్లలను నిత్యం గమనిస్తూఉండాల న్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని మాదకద్రవ్యాలతో జీవితం అంధకారం అవుతుందని వీటి వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన ముఖ్యమని వీటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు .చెడు సావాసాలతో మత్తు పదార్థాలు అలవాటు పడి యువత తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటు న్నారన్నారు .ఈ కార్య క్రమంలో డిఇఒ సలీం బాషా, డిపిఒ శాంత లక్ష్మి, ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'సాథీ'పై అవగాహనా సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న ఎం.ప్రమీలారాణి

ప్రజాశక్తి - రాజోలు

స్థానిక కోర్టు ఛాంబర్ లో సాథి (సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టూ ట్రాకింగ్ హోలిస్టిక్ ఇంక్లూషన్) కార్యక్రమంపై మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.ప్రమీలా రాణి బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు కోర్టు వారి ఆదేశాల మేరకు 'సాథీ' ద్వారా నిరాశ్రయులు, అనాథ పిల్లలను గుర్తించి వారికి ఆధార్ సీడింగ్ నమోదు చేయించి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చేసేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేసినట్లు రాజోలు కోర్టు పరిధిలో రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, మామిడికుదురు మండలాల్లోని అన్ని గ్రామాల్లో మే 26 నుంచి జూన్ 26 వరకు సాథీ ఇంటింటా సర్వే జరుగుతుందని అన్నారు. ఆధార్ కార్డు లేనివారిని గుర్తించి వారికి ఆధార్ కార్డు ఇప్పించడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిపి గుబ్బల రజిత, రాజోలు సిఐ నరేష్ కుమార్, సిడిపిఒ రమాదేవి, నాలుగు మండలాల తహశీల్దార్‌లు, ఎంపిడిఒలు, ఎంఇఒలు, ఎస్ఐలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ప్యానల్ లాయర్లు, పారాలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల యోగాంధ్ర

యోగాంధ్ర కార్యక్రమంలో కొత్తపేట ఆర్‌డిఒ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల యోగాంధ్ర కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్ని యోగాసనాలు వేసి యోగాంధ్రపై అవగాహన కల్పించారున.

రామచంద్రపురం: భారతీయుల వారసత్వ సంపద యోగ అని రామచంద్రపురం ఆర్‌డిఒ డి. అఖిల వ్యాఖ్యానించారు. పట్టణంలోని కతివెంటి పేర్రాజు పంతులు జూనియర్ కళాశాల లో యోగాంధ్ర - 2025 భాగంగా యోగ అభ్యసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ యోగాను చేరువచేసేందుకే యోగాంధ్ర కార్యక్రమాల ను 26 రోజులు 26 ఇతివృత్తాలతో అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవిఆర్. రాజు, ట్రైనర్ తొగర మూర్తి, పట్టణ ప్రముఖులు గాదంశెట్టి శ్రీధర్, తది తరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** యోగా వల్ల శారీరక ఆరోగ్యమే గాక మానసిక ఆరోగ్యం కలుగుతుందని కొత్తపేట ఆర్‌డిఒ శ్రీకర్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణం యోగ డే లో భాగంగా ఆర్‌డిఒ, తహశీల్దాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పరిషత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** నిత్యం యోగాభ్యాసం చేయడం వల్ల శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ తెలిపారు. రావులపాలెం వేమన కళ్యాణ మండపం వద్ద బుధవారం ఎంపిడిఒ ఇ. మహేశ్వరరావు ఆద్వర్యంలో బుధవారం మండల స్థాయి యోగాంధ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఒ టి.వి.రాజేశ్వరరావు, డిప్యూటీ ఎంపిడిఒ జి.కృష్ణ, మండల పరిషత్ ఏవో కె.మంగతాయారు, సీనియర్ అసిస్టెంట్ కె.శారద, జూనియర్ అసిస్టెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు. **కె.గంగవరం:** మండల కేంద్రం వద్ద యోగాంధ్రపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల పరిషత్ అధ్యక్షులు పంపన నాగమణి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో యోగా అభ్యసన చేస్తున్న అధికారులు

కె.గంగవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రదర్శన

ఇంటిని తొలగించిన వారిని అరెస్ట్ చేయాలి

కొత్తపాలెంలో తాటాకిల్లు తొలగించి నిర్మించిన షెడ్డు

ప్రజాశక్తి - కాట్రేనికోన

తమపై దాడి చేసి తమ ఇంటిని తొలగించిన వారిని అరెస్ట్ చేయాలని బాధిత కుటుంబం డిమాండ్ చేసింది. కొత్తపాలెంకు చెందిన కాలాడి అచ్చిబాబు వర్గీయులు మొల్లేటిమొగకు చెందిన కాలాడి సూరిబాబు కుటుంబంపై దాడి చేశారు. తాటాకు ఇంటిని పూర్తిగా తొలగించి ఉప్పుటేరులో పడవేసి తెల్ల వారేసరికి రేకుల షెడ్ నిర్మించారు. బాధితులు ఫిర్యాదుపై వెంటనే పోలీసులు స్పందించి దాడి చేసిన వారిని అరెస్టు చేసి ఉంటే రేకులు షెడ్ వేసి ఉండే వారు కాదని బాధితులు, స్థానికులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే పల్లంకుర్రు పంచాయతీ శివారు మొల్లేటిమొగకు చెందిన కాలాడి సూరిబాబు పూర్వీకులు నుంచి వచ్చిన స్థలంలో తాటాకిల్లు కట్టుకుని భార్య రామలక్ష్మి, ఇద్దరు అమ్మాయిలు నివాసం ఉంటున్నారు. అయితే ఈస్థలం వివాదంపై కోర్టులో కేసు నడుస్తోంది. కోర్టులో కేసు ఉండగా కొత్తపాలెంకు చెందిన కాలాడి అచ్చిబాబు వర్గం సుమారు 20 మంది కాలాడి రామలక్ష్మి, పిల్లలుపై దాడి చేసి ఇంటికి తొలగించి ఉప్పుటేరులో పడవేశారు. మొల్లేటి మొగకు చెందిన వ్యక్తి ఇంటి పై దాడిస్తున్న సమయంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు వెళ్లి సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. దాడిలో గాయపడిన కాలాడి సూరిబాబు కుటుంబం పోలీసులకు, గ్రీవెన్సుకు పిర్యాదు చేసి ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. తొలగించిన నా ఇంటి స్థలంలో తెల్లవారే సమయంనకు రేకుల షెడ్ వేసేశారని బాధిత కుటుంబం వాపోతోంది. సంబంధిత అధికారులు నుంచి తమకు రక్షణ లేకపోవడంతోనే తొలగించిన స్థలంలో రేకుల షెడ్ వేశారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. నిలువ నీడ లేక కట్టు బట్టలతో భార్య, పిల్లలుతో రోడ్డున పడ్డామని బోరున విలపిస్తున్నారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి ఉంటే రేకులు షెడ్ వేసి ఉండేవారు కాదని రామలక్ష్మి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధిత కుటుంబం ప్రస్తుతం ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నా స్థలంలో రేకుల షెడ్ను తొలగించి నాకు రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు. సంబంధిత అధికారులు న్యాయం చేయకుంటే ఈనెలలో చెయ్యేరు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళతామన్నారు. దీనిపై కాట్రేనికోన ఎస్ఐ ఐ.అవినాష్‌ను వివరణ కోరగా బాధితుని ఫిర్యాదుపై కేసు నమోదు చేశామన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

జెవివి ప్రాంతీయ వర్క్ షాప్

ప్రజాశక్తి - కాకినాడ

జనవిజ్ఞాన వేదిక ప్రాంతీ య వర్క్‌షాప్ బుధవారం స్థానిక యుటిఎఫ్ హోంలో జరిగింది. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కెఎంఎం ఆర్.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ వర్క్‌షాప్‌లో తొలుత 'చరిత్రలో సైన్స్' అనే అంశంపై మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడారు. చరిత్ర లో ఏ సందర్భంలో సైన్స్ ఏవిధంగా వ్యవహరించిందనేది వివరించారు. మధ్యాహ్నం సెషన్‌లో మాజీ ఎంఎల్‌సి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ 'జనవిజ్ఞాన వేదిక నిర్మాణం- కొన్ని ప్రాధాన్యతలు' అనే అంశంపై మాట్లాడారు. జూన్ ఒకటవ తేదీ నుంచి జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. ఈ వర్క్‌షాపులో ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల వివిధ స్థాయి బాధ్యులు పాల్గొన్నారు.

సినిమా థియేటర్లలో తనిఖీలు

అమలాపురంలో సినిమా థియేటర్‌ను తనిఖీ చేస్తున్న జెసి

ముమ్మిడివరంలో థియేటర్‌ను తనిఖీ చేస్తున్న తహశీల్దార్ బృందం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని సినిమా థియేటర్లలో బుధవారం అధికారులు తనిఖీలు నిర్వహించారున. వివరాలు ఇవి..

అమలాపురం: సినిమా థియేటర్ల యాజమానులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించి హైజినిక్ గా థియేటర్లను అన్ని అనుమతులతో నిర్వహించాలని జెసి టి.నిషాంతి అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పట్టణంలో సినిమా ధియేటర్ల తనిఖీ ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ఆ మేరకు స్థానిక శేఖర్ థియేటర్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశా రు. థియేటర్లలో ఆహార పానీయాల అధిక ధరలు, అపరిశుభ్రతలను ఆమె తనిఖీ చేశారు. జెసి మాట్లాడుతూ థియేటర్ యాజమానులు పారిశుధ్యాన్ని మెరుగు పరుస్తూ హైజనిక్గా నిర్వహించాలని సూచిం చారు. స్నాక్స్ వంటి ఆహార పానియాల రేట్లు పెంచకుండా విక్రయించాలని సూచించారు. థియేటర్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సినిమా థియేటర్ల నిర్వహణ తీరును తనిఖీ నిర్వ హించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయి లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. థియేటర్ లైసెన్స్, ఫైర్ లైసెన్స్, పరిశుభ్రత, మరుగుదొడ్లు నిర్వహణ, సినిమా టికెట్ల, పానీయాల ధరలు, తాగునీటి సదుపాయం తదితరాలను పరిశీలించినట్లు చెప్పారు. అగ్నిమాపక యంత్రాలు , థియేటర్ లో నిర్వహణ వ్యవస్థ ఆటోమేటిక్ , మాన్యు వల్‌గా పనిచేసే ఎలక్ట్రిక్ ఫైర్ అలారం సిస్టమ్, వాటర్ స్టోరేజ్ ట్యాంక్ సామర్థ్యం వంటి పలు అంశాలపై తనిఖీలు చేపట్టినట్లు జెసి వివరించారు. పానీయాలు, టికెట్లు నిర్దేశిత ధరల కంటే అధిక ధరకు అమ్మరాదన్నారు. థియేటర్ కాంప్లెక్స్ లో మహిళల మరుగుదొడ్లు స్వయంగా పరిశీలించి, చిన్న చిన్న లోపాలను గుర్తించి పరిష్కార దిశగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార, పానీయాల ధరలపై నియంత్రణ ఉండాలనీ, టికెట్ల ధర పెంపు పై ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకా లను అనుసరించి మాత్రమే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని సినిమాహాళ్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. తనిఖీలు నిరంతరయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ అశోక్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, విఆర్ఒ ఏలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోనిసినిమా థియేటర్ల ను రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల, తహశీల్దార్ బండి మృత్యుంజయరావు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ థియేటర్ పరిశీలించారు. థియేటర్లను పరిశుభ్రంగా ఉంచాలని టాయిలెట్ లు, శుభ్రంగా ఉంచాలని స్వచ్ఛమైనమంచినీటిని అందించాలని, ఎఆర్‌పి ధరలకు వాటర్ బాటిల్స్ ఇతర కూల్ డ్రింకులు, తినుబండారాలు విక్రయించాలని యాజమాన్యానికి సూచించారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** సినిమా థియేటర్లలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రావులపాలెం తహశీల్దార్ బి.ముక్తేశ్వరరావు హెచ్చరించారు. రావులపాలెం మండలం నందు ఉన్న అక్షర థియేటర్లో తహశీల్దార్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఆయన వెంట ఆర్ఐ సూర్యాకాంతం తదితరులు ఉన్నారు. **ముమ్మిడివరం:** సినిమాటోగ్రఫీ చట్టానికి అనుగుణంగా థియేటర్ల నిర్వహణ ఉండాలని ముమ్మిడివరం తహసీల్దార్ ఎంవి.సుబ్బలక్ష్మి పేర్కొన్నారు. మండల, నగర పంచాయతీ పరిధిలో ఉన్న వేంకటేశ్వర, శ్రీ కృష్ణ థియేటర్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా థియేటర్ పరిసరాలను పరిశీలించారు. అదే విధంగా లైసెన్సు రెన్యువల్ సర్టిఫికెట్ ను పరిశీలించారు. ఆమె వెంట ఆర్ఐ ఎన్.రామ్ మోహన్, గ్రామ రెవెన్యూ అధికారి డి.కమల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌గోపాల్ థియేటర్‌ను తనిఖీ చేస్తున్న రామచంద్రపురం ఆర్‌డిఒ, అధికారులు

మహానాడుకు తరలిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

టిడిపి నిర్వహిస్తున్న మహానాడు బహిరంగ సభకు రామచంద్రపురం నియోజవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. టిడిపి నాయకులు వాసంశెట్టి సత్యం అవసరమైన బస్సులు ఏర్పాటు చేశారు. ఉదయం టిడిపి కార్యాలయానికి చేరుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్‌టిఆర్ అమర్ రహే.. జై మహానాడు అంటూ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నెల 29న జరిగే మహానాడు బహిరంగ సభకు టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంకే సాంబశివరావు సమక్షంలో బస్సుల్లో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. టిడిపి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మహానాడుకు వెళ్లేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు.

22వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట

సమస్యల పరిష్కారం కోసం పెద్దాపురం, సామర్లకోట మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 22వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయా మున్సిపల్ కార్యాలయాల ఎదుట జరుగుతున్న సమ్మె శిబిరాల్లో యూనియన్ నాయకులు మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న తమకు వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో పెద్దాపురంలో జరిగిన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు బాసిన భద్రరావు సుంకర సత్తిరాజు, టి.రాజు, గజ్జ.సతీష్, ఎస్‌కె.బషీర్, సామర్లకోటలో జరిగిన నిరసన కార్యక్రమంలో కార్మికులు రామరాజు, కృష్ణ, రత్నరాజు, రమేష్, మురళీకృష్ణ, సత్యనారాయణ, భూదేవి, నాగార్జున, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

కార్మిక హక్కుల పరిరక్షణ కోసం జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెని విజయవంతం చేయాలని మండల సిఐటియు ప్రధాన కార్యదర్శి కెవివి.సత్యనారాయణ కోరారు. బుధవారం వాకతిప్ప గ్రామంలో భవన నిర్మాణ కార్మికులతో కలిసి ప్రజలకు సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌తో కార్మికుల హక్కులు హరించబడతాయని అన్నారు. హక్కులను కాపాడుకునేందుకు జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో. భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల కార్యదర్శి సిహెచ్.సాంబశివకుమార్, సిఐటియు మండల అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, ఎ.వాసు, ఎ.సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినవి

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం మండలం, ఓదూరు గ్రామం, డో.నెం.5-38రు కాపురస్తులు పొట్లకాయల కృష్ణమూర్తి గారి కుమారుడు **పొట్లకాయల చంద్రశేఖర్** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క పాస్‌పోర్ట్ నెం. **S6409344,** తేది 27-11-2018 కలది నేను ది.20-04-2025 తేదీన జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి ఓదూరు గ్రామం సెంటర్‌లో గల జిరాక్స్ షాపుకు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టును తీసుకొని వెళ్ళుచుండగా నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఈ పాస్‌పోర్టు దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

పొట్లకాయల చంద్రశేఖర్
S/o. కృష్ణమూర్తి, ఓదూరు గ్రామం, సెల్: 9553277437

దస్తావేజులు పోయినవి

తూ॥గో॥జిల్లా, కొవ్వూరు మండలం, ఆరికిరేవుల గ్రామ కాపురస్తులు మట్టా సూర్యచంద్రరావు గారి దత్తత కుమారుడు అంతర్వేది అను నాకు ఆరికిరేవుల గ్రామంలో ఆర్.యస్. నెం. 57 రు, చ॥గ॥ 242 లు స్థలము, అందున ప్రస్తుత డోర్ నెం. 1-120/3 రు గల ఆర్.సి.సి. డాబా ఇల్లు కలదు. సదరు నా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజులు 1) ది. 09-08-2001వ తేదీన కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు నెం. 1895/2001 గా రిజిష్టర్డు కాబడిన దఖలు దస్తావేజు, 2) ది. 02-07-1949వ తేదీన కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు నెం. 1454/1949 గా రిజిష్టర్డు కాబడిన క్రియ దస్తావేజు, 3) ది. 25-06-1929వ తేదీన కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు నెం. 1965/1929 గా రిజిష్టర్డు కాబడిన క్రియ దస్తావేజు వెరశి మూడు ఒరిజినల్ దస్తావేజులు గల కవర్ ది. 28-05-2025వ తేదీన ఉదయం సుమారు గం॥ 11.00ల సమయంలో నేను నా మోటారు సైకిల్‌పై కొవ్వూరు పట్టణం, మెయిన్ బజార్‌లో జిరాక్స్ తీయించుకుని వస్తుండగా పోయినది. అంతట నేను సదరు జిరాక్స్ వద్ద, దారి మార్గములో ఎంక్వయిరీ చేసిననూ, నాకు సదరు దస్తావేజులు గల కవర్ దొరికియుండలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: మట్టా అంతర్వేది,
తండ్రి: మట్టా సూర్యచంద్రరావు
డోర్ నెం. 1-120/3, ఆరికిరేవుల
కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
సెల్: 9515828552

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. No. 13/2025

Between:
Tothadi Uday Kumar, S/o. Venkata Satya Rao, aged 28 years, Calling Nil, resident of D.No. 8-252, Industrial Colony, Rajamahendravaram, E.G.Dt.,
...Petitioner

AND

1. Bathina Sai Durga Prasad, S/o. Chandi Babu, aged 40 years, resident of D.No. 8-252, Opp: Gudala Raju's House, Industrial Colony, Mallayyapeta, Rajamahendravaram, E.G.Dt.,
2. Vada Karuna, W/o. Appanna, aged 35 years, resident of D.no. 8-252, Opp: Gudala Raju's House, Industrial Colony, Mallayyapeta, Rajamahendravaram, E.G.Dt.,
3. Naralasetti Mani, W/o. Ramana, aged 35 years, resident of Hosanna Mandiram, Kallupaka Backside house, Industrial Colony, Mallayyapeta, Rajamahendravaram, E.G.Dt.,
4. Kodavati Durga Devi, W/o. Sridhar, aged 30 years, resident of Opp: Board High School, Anganwadi Opposite House, Saibaba Temple Street, Bhavanipuram, Rajamahendravaram, E.G.Dt.,
5. Bojja Durga Hari Babu, S/o. Chitti Babu, aged 35 years, resident of Beside Seethamma House, Industrial Colony, Mallayyapeta, Rajamahendravaram, E.G.Dt.,
6. Akula Uma Sankar, Father's name Not known, aged 30 years, resident of 2nd House, Water Tank Street, V.V.Nagar, Ganapathi Nagar, Rajamahendravaram, E.G.Dt.,
7. Simhadri Veera Babu, S/o. Bhadra Rao, aged 38 years, resident of Beside Water Tank Street, Bhavanipuram, Samadula Street, Rajamahendravaram, E.G.Dt.,
8. Siddhantham Kumari, W/o. Mangacharyulu, aged 35 years, resident of D.No. 115-15-117, Vijaya Medical Shop Opposite Street, Official Colony, Konthamuru Village, Rajamahendravaram Rural Mandal, E.G.Dt.,

...Respondents

పై గ్రంథములో పిటీషనరు/ డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్సుకు గాని, ఎవరికైనా పై గ్రంథములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 03-7-2025వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరుకు తెలియపర్చడమైనది.

జె.బి.ఎస్.బాపూజీ
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
28-5-2025 సెల్: 8309867728